విద్యాసంస్థల్లో ముందస్తు 'ఉగాది'

- సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్న విద్యార్థులు
- షడ్రుచుల సమ్మేళమైన పచ్చడి పంపిణీ
- ఉగాది ప్రాముఖ్యతపై అవగాహన

దేవరకద్ర, మార్చి 29: మండలంలోని లక్ష్మీపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం తెలుగు సంవత్సర శ్రీవిశ్వావసు నామ ఉగాది వేడుకలను విద్యార్థులు వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక, జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణల్లో సరస్వతి దేవి చిత్రపటానికి ఉపాధ్యాయులు జ్యోతిప్రజ్వలన చేసి, పూల మాలలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉగాది వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయకర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ ఉగాది పండుగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీనివాస్, కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, మార్చి 29: మండలంలోని ముడుమాల ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం శేఖర్ ఆధ్వర్యంలో ఉగాది మందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉగాది వైభవం, పంచాంగం, పచ్చడి, సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించి, షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులందరూ ఉగాది శుభాకాంక్షలు తెలుపుకొని ఉగాది పచ్చడి సేవించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న ఏఐ పైలెట్ ప్రాజెక్ట్, మధ్యాహ్న భోజనం, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సామర్థ్యాలు రాబోయే విద్యా సంవత్సరంలో చేపట్టే కార్యక్రమాలు తదితర వాటిపై చర్చించి సూచనలు, సలహాలు స్వీకరించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ జయమ్మ, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, జ్యోతి, పద్మావతమ్మ, వలంటీర్ నిజగుణశివయోగి, సర్వీస్ పర్సన్ సోఫి, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఉగాది వేడుకలు

నారాయణపేట టౌన్, మార్చి 29: పట్టణంలోని హంస వాహిని ఉన్నత పాఠశాల, సాయి స్కూల్‌లో శనివారం ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కొత్త మట్టి కుండలో షడ్రుచులతో పచ్చడి తయారు చేసి వితరణ చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

విశ్వవసు నామ సంవత్సరం ముగ్గు వద్ద జేపీఎన్‌సీఈ విద్యార్థినులు

జేపీఎన్‌సీఈలో పంచాగ శ్రవణం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 29: జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం సాయంత్రం శ్రీవిశ్వావసు నామ ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కేఎస్.రవికుమార్ ఆధ్వర్యంలో గణనాథుడు, సరస్వతీ దేవి విగ్రహాలకు విద్యార్థులు, అధ్యాపకులు, ముఖ్య అతిథులు పూజా కార్యక్రమాలు నిర్వహించి వేడుకలు ప్రారంభించారు. అనంతరం గొండాల్య రాఘవేంద్రశర్మచే పంచాగ శ్రవణం వినిపించారు. చైర్మన్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరంలో విద్యార్థులు అన్నిరంగాల్లో విజయాలు సాధించాలని కోరారు. ప్రాంగణ ఎంపికల్లో 206మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో కళాశాల కార్యదర్శి వెంకటరామారావు, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అకాడమిక్ డైరెక్టర్ సుజీవన్‌కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జేపీఎన్‌సీఈలో పంచాగ శ్రవణంలో చైర్మన్ రవికుమార్, పాల్గొన్న రామ్మోహన్‌రావు, రాఘవేంద్రశర్మ

విద్యార్థులకు ఉగాది పచ్చడి

బాలానగర్ (రాజా పూల్), మార్చి 29: మండలంలోని ఈద్గానిపల్లి పాఠశాలలో విద్యార్థులు శనివారం ముందస్తుగానే ఉగాది పచ్చడిని రుచి చూశారు. ఆదివారం ఉగాది పండుగ కాగా.. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ శనివారం పాఠశాలలో విద్యార్థులకు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు. పచ్చడిని తయారు చేసి విద్యార్థులకు రుచి చూపించారు.

లక్ష్మీపల్లిలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పేట: ఉగాది వేడుకల్లో సాయి స్కూల్ విద్యార్థులు

పేట: హంసవాహిని ఉన్నత పాఠశాల విద్యార్థులు

ముడుమాలలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న సిబ్బంది

నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- విశ్వవసునామ శుభాకాంక్షలు

మక్తల్, మార్చి 29: మక్తల్ నియోజకవర్గ ప్రజలందరూ విశ్వవసు నామ సంవత్సరంలో సుఖసంతోషాలతో విలసిల్లాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. ఉగాది సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన సంవత్సర కాలంపాటు నియోజకవర్గంలోని ప్రజలు ఎన్నోఆటుపోట్లు ఎదుర్కొని ముందుకు సాగారని, విశ్వవసునామ సంవత్సరంలో ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తానని పేర్కొన్నారు.

ఉగాదిని సంతోషంగా జరుపుకోవాలి: ఎస్పీ

నారాయణపేట, మార్చి 29: జిల్లా ప్రజలు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో ఉగాది పండుగను సుఖశాంతులతో జరుపుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తీపి, చేదు, కష్ట సుఖాలు తెలిసిందే జీవితమని, ఆ జీవితంలో ఆనందోత్సవాలు పూయించేందుకు ఉగాది వచ్చిందన్నారు. ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలు పాడి పంటలు, సిరి సంపదలతో, సుఖశాంతులతో ఉండాలని కోరారు.

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

స్ప్రింక్లర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, మార్చి 29: ప్రభుత్వం అందజేసిన రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కోరారు. శనివారం మునిరంగ స్వామి ఆలయ ఆవరణలో మండలంలోని 59మంది రైతులకు 75శాతం సబ్సిడీపై మంజూరైన స్ప్రింక్లర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో హర్టీకల్చర్ ఏవో శృతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు నవీన్ గౌడ్, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, నాయకులు విజయ్, హర్యానాయక్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

మూసాపేట, మార్చి 29: మండలంలోని చక్రాపూర్‌కు చెందిన జగదీశ్ కుమారుడు శివప్రసాద్‌కు న్యూరో సంబంధిత వ్యాధితో బాధపడుతూ.. దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం అందించడానికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌వోసీ మంజూరైంది. ఆ పత్రాన్ని శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఆర్మీకి ఎంపికైన విద్యార్థులకు అభిందనలు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మెర్సీ వసంత

నారాయణపేట టౌన్, మార్చి 29: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు అగ్నివీర్ ఫలితాల్లో ర్యాంకులు సాధించి ఆర్మీకి ఎంపికయ్యారు. శనివారం ఆ కళాశాలలో ఆర్మీకి ఎంపికైన అనిల్, ఊషప్ప, శ్రీకాంత్, పవన్‌కల్యాణ్, శివప్రసాద్, మహేశ్, శ్రీనివాస్, సిద్ధును కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వసంత, అధ్యాపక బృందం అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో విధినిర్వహణలో అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా ప్రజలకు, డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
SVS హాస్పిటల్
SVS GROUP OF INSTITUTIONS
MAHABUBNAGAR వారి
శ్రీ విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం
తేది: 31-3-2025 (సోమవారం) నుండి తేది: 8-4-2025 (మంగళవారం) వరకు
జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, కాన్పులు మరియు స్త్రీల వ్యాధులు, చిన్న పిల్లలకు సంబంధించిన వ్యాధులు, కంటి సమస్యలు, చెవి, ముక్కు, గొంతు సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులు, మానసిక వ్యాధులు మరియు కీళ్లు, ఎముకలకు సంబంధించిన సమస్యలున్న వారికి ఉచిత బెడ్ సౌకర్యం కలిగించి రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయబడును.
గమనిక: ఆరోగ్యశ్రీ వర్తించనివారికి శస్త్రచికిత్సలలో 50% రాయితీ ఇవ్వబడును.
వివరాలకు: 6303444232 , 7893888529

ఆరోగ్యకరమైన భవిష్యత్‌కు ఒక అడుగు

- గుడ్ యూనివర్స్ వ్యవస్థాపకుడు కమల్‌కాంచన్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 29: కౌమరదశలోని బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు గుడ్ యూనివర్స్ పాల మూలులో ఒక అడుగు ముందుకు వేసిందని, ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషిచేస్తామని గుడ్ యూనివర్స్ ఎన్‌జీవో వ్యవస్థాపకుడు కమల్‌కాంచన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోనపాల మూలు బాలికల ఉన్నత పాఠశాలలో గుడ్ యూనివర్స్ 6 నెలల ప్రాజెక్టు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో స్థిరమైన రుతు ఆరోగ్యానికి గుడ్ యూనివర్స్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలో సస్టెయినబుల్ మెన్స్‌స్టువల్ హెల్త్ ఫర్ అడోలోసెంట్ గర్ల్స్ (కౌమార బాలికలకు స్థిర మైన రుతుక్రమ ఆరోగ్యం) అంశంపై చేపట్టిన ఆరు నెలల ప్రాజెక్టు విజయవంతంగా ముగిసిందన్నారు. ఈ ప్రాజెక్టుకు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి సహకారం, ప్రోత్సాహం మరవలేనిదని కొనియాడారు. జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో 1500 మందికి క్లాత్‌ప్యాడ్‌లు ఉచితంగా అందజేశామని తెలిపారు. ఒక్కో క్లాత్‌ప్యాడ్ మార్కెట్‌లో రూ.700లు పలుకుతోందని దీన్ని రెండేళ్లపాటు వినియోగించవచ్చని తెలిపారు. అంతకు ముందు ఎన్‌జీవో ప్రతినిధులు మెనుస్ట్రువల్ కప్‌లు, క్లాత్ ప్యాడ్ల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్ఫోసిస్ లీడ్ కన్సల్టెంట్, ప్రోగ్రాం మేనేజర్ వంశీ, ఎంపీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, గుడ్ యూనివర్స్ సహాయ వ్యవస్థాపకురాలు నీలోఫర్ తబస్సుమ్, కోనాపాలమూరు జీహెచ్‌ఎం డెబోరా, ప్రతినిధులు మధుళిక, ఆప్రా, సైఫ్, అదీరా, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీవో అందజేసిన క్లాత్‌ప్యాడ్లతో విద్యార్థినులు

డాక్టర్స్ ఎక్స్‌లెన్సీ అవార్డుకు ఎంపిక

మాట్లాడుతున్న డాక్టర్ నితీష

మహబూబ్‌నగర్, మార్చి 29: తెలంగాణ డాక్టర్స్ ఎక్స్‌లెన్సీ అవార్డుకు ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ నితీష ఎంపిక య్యారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరళ్ల శారద, ఎంపీ రఘునందన్‌రావు చేతుల మీదుగా అందుకున్నట్లు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎర్రసత్యం చౌరస్తాలో శామ్యూల్స్, వివేక్ గ్యాస్ట్రో ఎంటరాలజీ దవాఖానలో అవార్డు గురించి డాక్టర్ నితీష విలేకరులకు వెల్లడించారు. సంతానం లేనివారికి ఫెర్టిలిటీ ద్వారా గతేడాది ఐవీఎస్ సంతానోత్పత్తి 80శాతం విజయవంతంగా చేయడంతో ప్రభుత్వం గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారని తెలిపారు. సమావేశంలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంటారాలజీ డాక్టర్ పల్లెపోగు వివేక్ ఉన్నారు.

పిల్లల ఇష్టాలకు అనుగుణంగా మారాలి

- 'రాను బొంబయికి రాను' ఫేం రాము రాథోడ్

భూత్పూర్, మార్చి 29: తల్లిదండ్రులు పిల్లల ఇష్టాలను గౌరవించాలని 'రాను బొంబయికి రాను' ఫేం రాము రాథోడ్ అన్నారు. శనివారం స్థానిక వివేకానంద విద్యాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కరస్పాండెంట్ నర్సింహులు ఆధ్వర్యంలో కవిత పఠనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కళాకారుడు రాము రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేను చిన్నప్పుడు డ్యాన్స్ అంటే పడి చచ్చేవాడిని, మా ఇంట్లో అమ్మానాన్న నన్ను ఎంతో తిట్టుకొనేవారు. కొన్ని రోజుల అనంతరం మా వాళ్లే నన్ను ప్రోత్సహించారు. ముఖ్యంగా మా నాన్న. భూత్పూర్ మున్సిపాలిటీలోని గోప్లాపూర్ గ్రామం మాది. నా గురువు నాగర్‌కర్నూల్‌లో సత్యం మాస్టర్ ఆయన ప్రోత్సహంతోనే నేను ఈస్థాయికి ఎదిగానన్నారు. నేను డ్యాన్స్ ప్రాక్టీస ప్రారంభించిన ఈ వివేకానంద పాఠశాలలోనే.. నాకు మొదటిసారిగా సన్మానం కూడా ఇక్కడే అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితోపాటు మా గ్రామస్తులు, మండల నాయకుల సహకారంతో మొదటి పాటను చిత్రీకరించినట్లు తెలిపారు. వీరందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. ఈ నేను బొంబయికి రాను పాట ప్రపంచ స్థాయిలో 5వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. పిల్లలు కూడా చదువుతోపాటు మీలో ఉన్న కళలను బయటపెట్టండి.. సహకరించేవాళ్లు సమాజంలో ఉన్నారని తెలిపారు. నేను కూడా ముందుముందు పిల్లలకు సహకరిస్తానని తెలిపారు. అనంతరం వివేకానంద పాఠశాల విద్యార్థులతో కలిసి రాను బొంబయికి రాను పాటకు నృత్యం చేశారు. కార్యక్రమానికి హాజరైన నాయకులంతా పూలమాలలు, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు మురళీధర్ గౌడ్, రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, నర్సింహారెడ్డి, గోవర్ధన్‌గౌడ్, విజయ్, అహ్మద్, సాధిక్, నర్సింహులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రాముడాథోడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

పిల్లలతో కలిసి డ్యాన్స్ చేస్తున్న రాముడాథోడ్

రూ.1.40 లక్షలకు తైబజార్ వేలం

ఊట్కూర్, మార్చి 29: ఊట్కూర్ మేజర్ గ్రామ పంచాయతీ తైబజార్ మార్కెట్ వేలంను శనివారం ఎంపీడీవో ధనుంజయ గౌడ్ సమక్షంలో నిర్వహించారు. స్థానిక జీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన తైబజార్ వేలంకు వ్యాపారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక వ్యాపారి కలాల్ నర్సింహాగౌడ్ రూ.1.40 లక్షలకు తైబజార్‌ను దక్కించుకున్నాడు. వచ్చేనెల మొదటివారంలో యాభై శాతం నిధులు చెల్లించి మిగిలిన నిధులను రెండు నెలల్లో జీపీకి చెల్లించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సూర్య ప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ హనుమంతు, విగ్నేశ్వర్‌రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాలు ముస్తాబు

బాదేపల్లి ఈద్గా వద్ద పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత

జడ్చర్లటౌన్, మార్చి 29: మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గాలను ముస్తాబు చేశారు. మున్సిపల్ సిబ్బంది ఈద్గాల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. బాదేపల్లి ఈద్గా, జడ్చర్ల, కావేరమ్మపేట ఈద్గాల వద్ద పెరిగిన కంప చెట్లను తొలగించారు. జేసీబీలతో చదును చేయించారు. శనివారం జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత ఈద్గాల వద్దకు వెళ్లి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రార్థన కోసం వచ్చే పట్టణ ముస్లింల సౌకర్యార్థం అన్నివిధాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమాదేవి, బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు, వెంకటేశ్, అబ్దుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

కారుకొండలో పౌరహక్కుల దినం

ప్రజలకు అవగాహన కలిస్తున్న ఏఎస్సై జనార్దన్

నవాబ్‌పేట, మార్చి 29: మండలంలోని కారుకొండలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏఎస్సై జనార్దన్, ఆర్ఐ గాయత్రి హాజరై మాట్లాడారు. గ్రామంలో అంటరానితనం పాటించొద్దని, రెండుగ్లాసుల పద్ధతి పాటించొద్దని సూచించారు. అందరూ ఆలయాల్లో కులమత తారతమ్యంతో కలిసి మెలిసి పూజలు నిర్వహించుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో సామూహికంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మక్తల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మక్తల్/మాగనూరు/కృష్ణ , మార్చి 29: మక్తల్ పీఏసీసీఎస్ ఆవరణ, కృష్ణ మండలంలో గుడేబల్లూరులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, పీఏసీసీఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు సబ్‌స్టేషన్లు మంజూరు

జడ్చర్ల, మార్చి 29: జడ్చర్ల నియోజకవర్గానికి సంబంధించి కొత్తగా నాలుగు 33/11కేవీ సబ్‌స్టేషన్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. 4కొత్త సబ్‌స్టేషన్లను నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం రాణిపేట, జడ్చర్ల మండలంలోని ఆలూరు, గొల్లపల్లి, జడ్చర్ల పట్టణంలో సబ్‌స్టేషన్‌ను ప్రభుత్వ దవాఖాన ప్రాంతానికి కొత్త సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు రూ. 14.60కోట్లతో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి నేటి వరకు మొత్తం 12సబ్‌స్టేషన్లు మంజూరైనట్లు తెలిపారు. గతంలో మంజూరైన సబ్‌స్టేషన్ల పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందన్నారు.

చికిత్స పొందుతూ కళాకారుడు మృతి

జడ్చర్లటౌన్, మార్చి 29: పట్టణంలోని పాతబజార్‌కు చెందిన కళాకారుడు ఆనంద్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. వారం కిందట జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆనంద్‌ను చికిత్స నిమిత్తం ఎస్వీఎస్ దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. జడ్చర్లకు చెందిన ఆనంద్ 2003 విడుదలైన ఒక్కడు సినిమాలో సైడ్ క్యారెక్టర్‌గా నటించాడు. పలు సినిమాల్లో నటించిన ఆనంద్ చిన్నతనం నుంచి నాటకరంగంపై ఆసక్తితో నాటకాలు వేసేవాడని మిత్రులు తెలిపారు. కళాకారుడు ఆనంద్ మృతిపై కుటుంబ సభ్యులు, మిత్రులు, పట్టణవాసులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

సహకార సంఘం బలోపేతానికి సహకరించాలి

నవాబ్‌పేట, మార్చి 29: సహకార సంఘం బలోపేతానికి అందరూ సహకరించాలని సింగిల్‌విండో చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సింహులు కోరారు. సింగిల్‌విండో మహాజన సభ సమావేశం శనివారం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సింగిల్‌విండో ద్వారా వరిధాన్యం కొనుగోలు చేయడంతో రూ.10లక్షలు ఆదాయం సమకూరినట్లు తెలిపారు. అలాగే రైతులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలు అందజేస్తున్నట్లు వివరించారు. రైతులకు సబ్సిడీ ద్వారా ఎరువులు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంఘం ద్వారా చేపట్టిన జమాఖర్చులను సభలో వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శీనయ్య, మాజీ సింగిల్‌విండో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ప్రతాప్, సిద్ధిరామ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శశిధర్‌రెడ్డి, నాగ అంజయ్య, రాజునాయక్, మల్లెపాగ కృష్ణయ్య, బాలమ్మ, మానిటరింగ్ అధికారి లావణ్య, సీఈవో హన్మంతు, నాయకులు వెంకటేశ్, కృష్ణగౌడ్, నర్సింహులు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

హత్యకు దారితీసిన వివాహేతర సంబంధం

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగార్జునరెడ్డి

బాలానగర్, మార్చి 29: పదేళ్లుగా గుట్టుగా సాగుతున్న వివాహేతర సంబంధం చివరకు ఓ వ్యక్తి హత్యకు దారి తీసింది. బాలానగర్ పోలీస్‌స్టేషన్లో శనివారం జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్ కథనం ప్రకారం.. బాలానగర్ మండల కేంద్రంలో ఈనెల 26న జహంగీర్ అనే వ్యక్తి హఠాన్మరణంపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు శవపరీక్ష అనంతరం అనుమానంతో జరిపిన నేర విచారణలో వాస్తవాలు వెలుగు చూశాయి. జహంగీర్‌కు మండల కేంద్రంలో నివాసముండే ఓ మహిళతో పదేళ్లుగా వివాహేతర సంబంధం సాగుతోంది. ఈ విషయం గమనించిన మహిళ భర్త జహంగీర్‌ను చాలాసార్లు మందలించాడు. జహంగీర్, సదరు మహిళపై గతంలో పోలీస్‌స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ వ్యవహారం ముదిరి పోవడంతో మహిళ కుమారుడు సిద్ధార్థ్ జహంగీర్‌ను ఎలాగైనా చంపాలనుకున్నాడు. ఈనెల 25న తల్లి, జహంగీర్ సమీపంలోని శ్మశానవాటిక సమీపంలోని చెట్లపొదల్లో ఉన్న విషయం తెలుసుకున్న సిద్ధార్థ్ కర్ర తీసుకుని అక్కడి వెళ్లాడు. తల్లిని కర్రతో కొట్టగా ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఇదే అదనుగా భావించిన సిద్ధార్థ్ జహంగీర్‌ను కర్రతో తలపై బలంగా కొట్టాడు. కాళ్లతో కడుపులో, ముఖంపై తన్నాడు. జహంగీర్ స్పృహ తప్పిపోగా జహంగీర్ దగ్గర ఉన్న సీసాలోని మద్యాన్ని ఆయన మీద పోసి నిప్పంటించి వెళ్లిపోయాడు. మంటలకు స్పృహలోకి వచ్చిన జహంగీర్ ప్యాంటును వదిలేసి ఇంటికి వెళ్లి పోయాడు. అంతర్గత గాయాలతో బాధపడుతున్న జహంగీర్ ఈనెల 27న రాత్రి పడుకున్న చోటే మృతిచెందాడు. విచారణ అనంతరం నిందితుడు సిద్ధార్థ్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నాగార్జునగౌడ్ తెలిపారు. ఎస్సై లెనిన్, కానిస్టేబుళ్లు బాలు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

బాలానగర్, మార్చి